క్లుప్తంగా

నేడు మండల సర్వసభ్య సమావేశం

చీడికాడ: మండల సర్వసభ్య సమావేశం ఎంపీడీవో సమావేశ మందిరంలో గురువారం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో హేమసుందరరావు తెలిపారు. ఈ సమావేశం మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమౌతుందన్నారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలతో పాటు మండల స్థాయి అధికారులు హాజరు కావాలన్నారు.

వేతనాలు చెల్లించాలని ఉపాధి కూలీల డిమాండ్


వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్న తూటిపాల కూలీలు

మాకవరపాలెం: ఉపాధి వేతన బకాయిలను వెంటనే చెల్లించాలని మండలంలోని తూటిపాల కూలీలు డిమాండ్ చేస్తున్నారు. ఈ గ్రామంలో సుమారు 300 మంది కూలీలు నిత్యం ఉపాధి పనులకు హాజరవుతున్నారు. ఫిబ్రవరి నుంచి ఇప్పటి వరకు కూలీలకు వేతనాలు చెల్లించలేదు. దీంతో ఇబ్బందులు పడుతున్నామని వారంతా ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి వెంటనే వేతన బకాయిలను చెల్లించాలని కోరారు. లేకుంటే వేతనాల కోసం ఆందోళన చేయక తప్పదని స్పష్టం చేశారు.

జనసేనకు నాయుడమ్మ రాజీనామా



దేవరాపల్లి: జనసేన పార్టీ మండల సీనియర్ నాయకురాలు అవుగడ్డ సత్యవేణి(నాయుడమ్మ) ఆ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు బుధవారం ప్రకటించారు. ఈ మేరకు స్వగ్రామం మారేపల్లిలో బుధవారం ఆమె స్థానిక విలేకర్లతో మాట్లాడారు. వ్యక్తిగత కారణాలతో జనసేనకు రాజీనామా చేస్తున్నానని, అయితే ఎప్పటి మాదిరిగా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటానని చెప్పారు. త్వరలోనే తన భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానని ఆమె తెలిపారు.

ఆలయాల నిర్మాణానికి భూమి పూజ


ఆలయ నిర్మాణ భూమిపూజా కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులు

మాడుగుల రూరల్ : వీరనారాయణంలో పరదేశమ్మ, ముత్యమాంబ అమ్మవార్ల ఆలయాల నిర్మాణానికి గ్రామస్తులు బుధవారం భూమి పూజ చేశారు. ఈ పూజా కార్యక్రమాన్ని దాసరి, శిలపరశెట్టి కుటుంబ సభ్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎల్లపు కొండ అప్పారావు, పల్లె ముత్యాలనాయుడు, దాసరి అచ్యుతరావు, శరగడం ఆదియ్యమ్మ, తూరిబిల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

క్వారీలో అక్రమ తవ్వకాలు


క్వారీలో తవ్వకాలు చేపడుతున్న పొక్లెయిన్

రావికమతం: లీజు గడువు ముగిసిన ఆనంద భారతి క్వారీని రావికమతం మండల రెవెన్యూ అధికారులు బుధవారం తనిఖీలు నిర్వహించారు. గుడివాడ పంచాయతీలో క్వారీ యజమానులు ప్రభుత్వ భూమి 338–2 సర్వే నంబర్‌లో అక్రమంగా తవ్వకాలు చేస్తున్నట్లు ఫిర్యాదు మేరకు బుధవారం తనిఖీలు నిర్వహించామని ఆర్‌ఐ సతీష్ తెలిపారు. తవ్వకాలు చేస్తున్న పొక్లెయిన్‌ను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు నాగరాజు, అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ వెంకటరమణకు కన్నీటి వీడ్కోలు


అంతిమ యాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్

నాతవరం : చెర్లోపాలెం మాజీ సర్పంచ్ మాకిరెడ్డి వెంకటరమణ అంత్యక్రియలు బుధవారం జరిగాయి. అంతిమ యాత్రలో మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్, సినీనటుడు జోగినాయుడు పాల్గొన్నారు. వెంకటరమణ కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వైఎస్సార్‌సీపీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



రమా గాయత్రి(590), కీర్తి(588)
చోడవరం జెడ్పీ బాలికోన్నత పాఠశాల


చీడికాడ మండల టాపర్
నాభి తనూశ్రీ(590)


సిరిశాల హర్షిత(529)
మాడుగుల కేజీబీవీ టాపర్


జశ్వంత్(590)
కె.కోటపాడు

మెరిసిన ఆణిముత్యాలు

- పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల సత్తా
- కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా మార్కులు
- అభినందించిన ఎంఈవోలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు

రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం విడుదలైన 2024–25 పదో తరగతి పరీక్ష ఫలితాల్లో నర్సీపట్నం, చోడవరం, మాడుగుల నియోజకవర్గాల్లోని విద్యార్థులు సత్తా చాటారు. ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు, కేజీబీవీల్లో చదువుకున్న విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించి మండల టాపర్లుగా నిలిచారు. ఉత్తమ ప్రతిభకనబరిచిన విద్యార్థులను ఆయా ఎంఈవోలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించి, సన్మానం చేశారు.


తల్లిదండ్రులతో రావికమతం మండల టాపర్ మణుగుల సుజన(579)


టాపర్‌లుగా నిలిచిన విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల డైరెక్టర్ ఖాసిం


మాడుగుల రూరల్ : ఉషశ్రీని అభినందిస్తున్న తల్లిదండ్రులు కన్నారావు, స్వాతీ

చోడవరం రూరల్: పదో తరగతి పరీక్ష ఫలితాల్లో చోడవరంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు సత్తా చాటారు. పాఠశాల విద్యార్థినులు ఎ.రమా గాయత్రి(590) మండలం టాపర్‌గా నిలిచింది. ఇదే పాఠశాల విద్యార్థిని సిహెచ్.కీర్తి 588 మార్కులతో మండలంలో ద్వితీయ స్థానంలో నిలిచినట్లు ప్రధానోపాధ్యాయుడు వి.రామిరెడ్డి, ఎంఈవో సింహాచలం తెలిపారు. లక్ష్మీపురం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని జి.హేమలత 587 మార్కులతో మండలంలో తృతీయ స్థానాన్ని కైవసం చేసుకుంది. మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల నుంచి 700 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా.. 88 శాతంతో 614 మంది ఉత్తీర్ణులయ్యారు. ప్రైవేటు స్కూళ్ల నుంచి 403 మందికి 398 మంది ఉత్తీర్ణులై 98 శాతం సాధించారు. మండలంలోని అన్ని పాఠశాలల నుంచి 1103 మంది పరీక్షలు రాయగా.. 1012 మంది ఉత్తీర్ణులు కాగా.. 92 శాతం ఉత్తీర్ణత నమోదైంది. మండలంలోని కేజీబీవీలో 38 మంది, జ్యోతిబాపూలే బాలికోన్నత పాఠశాలలో 36 మంది విద్యార్థులకు శత శాతం ఉత్తీర్ణత సాధించారు. మండలంలో మొత్తం 173 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించారు. ప్రభుత్వ పాఠశాలల్లో గతంలో తీసుకొచ్చిన విద్యా సంస్కరణలు అత్యధిక మార్కుల సాధనలో ఉపకరించినట్టు పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు.

చీడికాడ: మండలంలోని కోనాం బీఆర్ అంబేడ్కర్ గురుకులం బాలికల పాఠశాల విద్యార్థిని నాభి తనూశ్రీ(590) మండల టాపర్‌గా నిలిచింది. మండలంలోని 8 ఉన్నత పాఠశాలల నుంచి 470 విద్యార్థినులు పది పరీక్షలు రాయగా.. 373 మందికి ప్రథమ స్థానం, 57 మంది ద్వితీయ, 22 మంది తృతీయ స్థానం సాధించారు. 18 మంది పరీక్ష తప్పారు. మండలంలో రెండో స్థానంలో జి.కొత్తపల్లికి చెందిన ఎం.మానిక 582 మార్కులతో, తృతీయ స్థానంలో అప్పలరాజుపురం ఉన్నత పాఠశాలకు చెందిన కె.జోత్స్న 579 మార్కులతో సత్తా చాటారు. వారిని ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, ఎంఈవోలు బొంజుబాబు, రమణ అభినందిచారు.

రావికమతంలో బాలిక హవా

రావికమతం: పదో తరగతి పరీక్షల్లో టి.అర్జాపురం గ్రామానికి చెందిన రావికమతం హైస్కూల్ విద్యార్థిని ఎం.సుజన 579/600 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. ఈ ఏడాది మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో 686 మంది పరీక్షలు రాయగా.. 598 మంది పాసై 87 శాతం ఉత్తీర్ణత సాధించారు. రావికమతం హైస్కూల్ నుంచి 101 మందికి 85 మంది ఉత్తీర్ణత సాధించారు. రావికమతం గర్ల్స్ హైస్కూల్‌లో 59 మందికి 49 మంది పాసయ్యారు. దొండపూడి హైస్కూల్ నుంచి 33 మందికి 28 మంది ఉత్తీర్ణత సాధించారు. చినపాచిలి హైస్కూల్ నుంచి 57 మందికి 48 మంది పాసయ్యారు. కొత్తకోట హైస్కూల్‌లో 133 మందికి 120 మంది, మేడివాడ హైస్కూల్‌లో 62 మందికి 51 మంది, టి.అర్జాపురం హైస్కూల్‌లో 61 మందికి 49 మంది, తోటకూరపాలెం హైస్కూల్‌లో 11 మందికి 10 మంది, జెడ్.కొత్తపట్నం హైస్కూల్‌లో 35 మందికి 30 మంది, మరుపాక మోడల్ స్కూల్‌లో 95 మందికి 92 మంది ఉత్తీర్ణత సాధించారు. గర్నికం కేజీబీవీలో 39 మందికి 36 మంది పాసయ్యారు.


రోలుగుంట మండల టాపర్ లగుడు హర్షిత(578-కేజీబీవీ)


గొలుగొండ: మండల టాపర్ గౌతమి (566)


బుచ్చెయ్యపేట మండల టాపర్ కాండ్రేగుల శంకర్(581)ను అభినందిస్తున్న హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, గ్రామస్తులు

మెరిసిన జశ్వంత్(590/600)

కె.కోటపాడు : మండలంలో 590 మార్కులతో మండల టాపర్‌గా కె.కోటపాడుకు చెందిన వేణు విద్యానికేతన్ పాఠశాల విద్యార్థి పొన్నగంటి జశ్వంత్ నిలిచాడు. పాఠశాల నుంచి పది పరీక్షలకు వేణు విద్యానికేతన్ నుంచి 44 మంది హాజరు కాగా.. 43 మంది ఉత్తీర్ణులయ్యారు.

రోలుగుంట మండలంలో 84 శాతం ఉత్తీర్ణత

రోలుగుంట: పదో తరగతిలో రోలుగుంట మండలంలో 84 శాతం ఉత్తీర్ణత సాధించారు. 8 జెడ్పీ ఉన్నత పాఠశాలలు, కేజీబీవీ నుంచి మొత్తం 330 మంది పరీక్ష రాయగా 278 మంది ఉత్తీర్ణులైనట్లు ఎంఈవో పి.జగ్గారావు తెలిపారు. పాఠశాలలు వారీగా ఫలితాలు ఇలా ఉన్నాయి. కేజీబీవీ నుంచి 31 మంది పరీక్షలు రాయగా.. శత శాతం ఫలితాలొచ్చాయి. రోలుగుంట హైస్కూల్ నుంచి 67 మందికి 55 మంది ఉత్తీర్ణత, బీబీ పట్నం నుంచి 29 మందికి 23 మంది, బుచ్చింపేట నుంచి 41 మందికి 34 మంది, కొవ్వూరు నుంచి 25 మందికి 20 మంది, కొమరవోలు నుంచి 23 మందికి 20 మంది, కుసుర్లపూడి నుంచి 31 మందికి 30 మంది, జె.నాయుడుపాలెం నుంచి 42 మందికి 36 మంది పాసయ్యారు.

కేజేపురం హైస్కూల్ టాపర్‌గా ఉషాశ్రీ

మాడుగుల రూరల్: మండలంలో కేజేపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆడారి ఉషాశ్రీ 581 మార్కులతో మండలంలో తృతీయ స్థానంలో నిలిచింది. ఆమెను తల్లిదండ్రులు కన్నారావు, స్వాతి, గ్రామస్తులు, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.

'అయ్యన్న'స్కూల్‌లో శత శాతం ఉత్తీర్ణత

కె.కోటపాడు : కె.కోటపాడుకు చెందిన అయ్యన్న ఇంగ్లిష్ మీడియం పాఠశాల విద్యార్థులు పది ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ చూపారు. 10 మంది పరీక్ష రాయగా శత శాతం ఉత్తీర్ణత సాధించారు. వీరిలో 586 మార్కులతో బి.దివ్యాంక టాపర్‌గా నిలిచారు. 584 మార్కులతో భావన శృతి, 551 మార్కులతో లాలం లోషిణి మెరిశారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినులను పాఠశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.కె.ఖాసిం, నూర్జహన్ అభినందించారు.

నాతవరం మండలంలో 86 శాతం ఉత్తీర్ణత

నాతవరం : గునిపూడి హైస్కూల్‌కు చెందిన గానుగుల ప్రశాంతి 583 మార్కులతో మండల టాపర్‌గా నిలిచింది. నాతవరం హైస్కూల్‌కు చెందిన యాదగిరి ప్రేమ్‌కుమార్ 580 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచాడు. తృతీయ స్థానంలో కేజీబీవీ పాఠశాలకు చెందిన వర్షిణి 572 మార్కులతో నిలిచింది. మండల వ్యాప్తంగా పది పబ్లిక్ పరీక్షల్లో 86 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో వరహాలబాబు తెలిపారు. మండల టాపర్‌గా నిలిచిన ప్రశాంతిని తల్లిదండ్రులతో పాటు ఎంఈవో, హెచ్‌ఎం అభినందించారు.

మెరిసిన ఆటో డ్రైవర్ కుమారుడు

బుచ్చెయ్యపేట: పదో తరగతి పరీక్ష ఫలితాల్లో బుచ్చెయ్యపేట మండలంలో 86.47 శాతం ఉత్తీర్ణత సాధించారు. మండలంలో 571 మంది విద్యార్థులు ఈ ఏడాది పరీక్షలకు హాజరు కాగా 492 మంది ఉత్తీర్ణత సాధించారు. విజయరామరాజుపేట హైస్కూల్‌కు చెందిన కాండ్రేగుల శంకర్(581) మండల టాపర్‌గా నిలిచాడు. వడ్డాది కోవెల అప్పనదొర జిల్లా పరిషత్ హైస్కూల్‌కు చెందిన సింగిడి సాయికుసుమ, సీతయ్యపేట హైస్కూల్‌కు చెందిన కొండపల్లి శ్రీలక్ష్మి, గోకివాడ విజయజ్యోతి 578 మార్కులుతో ద్వితీయ, బుచ్చెయ్యపేటకు చెందిన పరవాడ సాయి 577 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారు. విజయరామరాజుపేటకు చెందిన ఆటో డ్రైవర్ కాండ్రేగుల మహాలక్ష్మినాయుడు కుమారుడు కాండ్రేగుల శంకర్ మండల టాపర్‌గా నిలవడంపై ఎంఈవో బుద్ద కాశీవిశ్వేశ్వరరావు, హెచ్‌ఎం ఉదయ్‌భాస్కర్ అభినందించారు. వడ్డాది హైస్కూల్‌లో 158 మందికి 126 మంది, కేజీబీవీలో 40 మందికి 39 మంది ఉత్తీర్ణత సాధించారు. కేజీబీవీలో కె.శ్రీలాస్య 560 మార్కులతో స్కూల్ టాపర్‌గా నిలవగా 98 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ అన్నపూర్ణ తెలిపారు. విజయరామరాజుపేటలో 51 మందికి 40 మంది ఉత్తీర్ణత సాధించారు.

గొలుగొండ: మండల టాపర్‌గా గుండిపాల జిల్లా పరిషత్ హైస్కూల్లో చదువుతున్న వానపల్లి గౌతమి 566 మార్కులతో సత్తా చాటింది. ద్వితీయ స్థానంలో ఏఎల్‌పురం జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థిని బత్తుల రమ్య(565) నిలిచింది. ఏఎల్ పురంలో 93 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. గురుకులంలో 82 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ కోటేశ్వరరావు తెలిపారు.


కొరువాడ హైస్కూల్ విద్యార్థిని పవిత్ర(576)ను అభినందిస్తున్న హెచ్‌ఎం కమలాకుమారి


రవి(581)
కె.కోటపాడు మండల టాపర్ చౌడువాడ హైస్కూల్ విద్యార్థి


సిద్దార్థ(573)
కె.కోటపాడు హైస్కూల్ విద్యార్థి


యశశ్విని(577)
కింతాడ కేజీబీవీ విద్యార్థిని

కె.కోటపాడు : మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించాయి. చౌడువాడ హైస్కూల్ నుంచి 100 మంది పరీక్షకు హాజరు కాగా 89 మంది ఉత్తీర్ణత సాధించారు. వీరిలో 581 మార్కులతో మజ్జి రవి మండల టాపర్‌గా నిలిచాడు. కె.కోటపాడు హైస్కూల్‌లో 95 మందికి 80 మంది ఉత్తీర్ణత సాధించగా.. 573 మార్కులతో ఎ.సిద్ధార్థ పాఠశాల టాపర్‌గా నిలిచాడు. ఎ.కోడూరు పాఠశాల నుంచి 87 మందికి 78 మంది ఉత్తీర్ణత సాధించారు. కొరువాడ హైస్కూల్ నుంచి 28 మంది విద్యార్థులకు 25 మంది పాసయ్యారు. పాఠశాల టాపర్‌గా నిలిచిన వి.పవిత్ర(576)ను హెచ్‌ఎం కమలాకుమారి బుధవారం అభినందించారు. గొండుపాలెం హైస్కూల్ నుంచి 22 మందికి 20 మంది ఉత్తీర్ణులు కాగా.. పాఠశాల టాపర్‌గా 564 మార్కులతో ఎస్.సాహితీ నిలిచింది. కింతాడ కేజీబీవీ నుంచి 40 మందికి 38 మంది ఉత్తీర్ణులయ్యారు. పాఠశాల టాపర్‌గా బి.యశశ్విని(577) నిలిచింది. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థినులను ఎంఈవోలు సత్యనారాయణ, డీవీడీ ప్రసాద్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పద్మావతి, కామేశ్వరరావు, బి.చిన్నమ్మలు, ఆర్.నాగేశ్వరరావు అభినందించారు.

వేచలం హైస్కూల్ విద్యార్థి సత్తా


వేచలం హైస్కూల్ విద్యార్థి గుంపాన ఉదయ్‌కుమార్(590)ను అభినందిస్తున్న ఎంఈవోలు పడాల్‌దాస్, ఉషారాణి


ఎన్.చరణ్(571)
దేవరాపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల

దేవరాపల్లి: మండలంలో ఈ ఏడాది పది పరీక్షలు 338 మంది విద్యార్థులు రాయగా.. 258 ఉత్తీర్ణత సాధించారు. మొత్తం 76.33 శాతం ఉత్తీర్ణత సాధించారు. వేచలం హైస్కూల్‌లో 20 మందికి 13 మంది ఉత్తీర్ణులయ్యారు. ఈ హైస్కూల్‌లో చదువుతున్న తిమిరాం గ్రామానికి చెందిన విద్యార్థి గుంపాన ఉదయ్‌కుమార్(590) మార్కులతో మండల టాపర్‌గా నిలిచాడు. ఉదయ్‌కుమార్‌ను ఎంఈవోలు బి.పడాల్‌దాస్, వి.ఉషారాణి, హెచ్‌ఎం డి.నర్సింహమూర్తి, ఉపాధ్యాయులు సత్కరించి అభినందించారు. తెనుగుపూడి హైస్కూల్‌లో 23 మందికి 15 మంది ఉత్తీర్ణత సాధించగా.. పి.రోహిత్ 572 మార్కులతో మెరిశాడు. కలిగొట్లలో 15 మందికి 14 మంది ఉత్తీర్ణులయ్యారు. దేవరాపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 104 మందికి 81 మంది పాసయ్యారు. పాఠశాలకు చెందిన ఎన్.చరణ్ 571 మార్కులతో సత్తా చాటాడు. ఎ.కొత్తపల్లి హైస్కూల్‌లో 26 మందికి 17 మంది, పెదనందిపల్లి హైస్కూల్‌లో 10 మందికి 9 మంది ఉత్తీర్ణులయ్యారు. కాశీపురం హైస్కూల్‌లో 14 మందికి 10 మంది, ఎం.అలమండ హైస్కూల్‌లో ఏడుగురు విద్యార్థులకు ఐదుగురు, ముషిడిపల్లి హైస్కూల్‌లో 9 మందికి 8 మంది ఉత్తీర్ణత సాధించారు. తెనుగుపూడి గురుకుల విద్యాలయంలో 71 మందికి 53 మంది పాసయ్యారు. బేతపూడి కేజీబీవీలో 39 మందికి 33 మంది ఉత్తీర్ణత సాధించారు. దేవరాపల్లి కై రోశ్ ఇంగ్లిష్ మీడియం స్కూల్‌లో 60 మంది విద్యార్థులకు శత శాతం ఉత్తీర్ణత సాధించారు. తిమిరాం మదర్ థెరిస్సాలో 35 మందికి 34 మంది పాసయ్యారు.



తేజస్విని(596), పోతల కేశవ ప్రియ(595)
నర్సీపట్నం శ్రీచైతన్య


అప్పారావు(584)
ఎంజేపీ విద్యార్థి

నర్సీపట్నం: ఎంజేపీ ప్రభుత్వ బాలుర గురుకుల పాఠశాల విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించారు. పరీక్షలకు 39 మంది విద్యార్థులు హాజరు కాగా 38 విద్యార్థులు ఫస్ట్ డివిజన్‌లోనూ, ఒకరు సెకండ్ డివిజన్‌లో ఉత్తీర్ణులయ్యారని ప్రిన్సిపల్ రూపావతి తెలిపారు. టి.వెంకట అప్పారావు 584 మార్కులతో సత్తా చాటాడు. ఆర్.గురుచరణ్, ఎం.దిలీప్‌కుమార్ 576 మార్కులు సాధించారు. వేములపూడి ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు 92 మంది విద్యార్థులకు 91 మంది ఉత్తీర్ణులయ్యారని ప్రిన్సిపాల్ సంధ్య తెలిపారు. జి.లక్ష్మి తేజశ్రీ 587 మార్కులు, ఎం.దీరయ్య, బి.అయ్యప్ప 582 మార్కులు సాధించారు. శ్రీచైతన్య స్కూల్‌కు చెందిన డి.తేజస్విని 596 మార్కులు, పి.కేశవప్రియ 595 మార్కులు సాధించారు. వారిని ప్రిన్సిపాల్ చిటికెల శ్రీను అభినందించారు.

మాకవరపాలెంలో 80 శాతం ఉత్తీర్ణత

మాకవరపాలెం: మండలంలో పది పరీక్షలో 80 శాతం ఉత్తీర్ణత సాధించారు. బూరుగుపాలెం, మాకవరపాలెం, గిడుతూరు, వజ్రగడ, జి.కోడూరులోని ఉన్నత పాఠశాలలు, భీమబోయినపాలెం కేజీబీవీ పాఠశాల నుంచి మొత్తం 459 మంది విద్యార్థులు పది పరీక్షలకు హాజరయ్యారు. వీరిలో 369 మంది ఉత్తీర్ణులయ్యారు. మాకవరపాలెం ఉన్నత పాఠశాల విద్యార్థి నూకల జగదీశ్వరరావు 585 మార్కులతో మండల టాపర్‌గా నిలిచాడు. జి.కోడూరు విద్యార్థి చెవ్వాకుల నవదీప్ 580 మార్కులతో ద్వితీయ స్థానం, గిడుతూరు విద్యార్థి కామిరెడ్డి సంపత్ 571 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంఈవోలు మూర్తి, జాన్‌ప్రసాద్, మాకవరపాలెం ఉన్నత పాఠశాల హెచ్‌ఎం అచ్యుతరామయ్య, ఇతర ఉపాధ్యాయులు అభినందించారు.


జగదీశ్వరరావు(585)ను అభినందిస్తున్న ఎంఈవోలు, ఉపాధ్యాయులు

మాడుగులలో 87 శాతం ఉత్తీర్ణత


రోలుగుంట మండల టాపర్ హర్షితను సత్కరిస్తున్న ఎస్‌వో తులసి, ఉపాధ్యాయులు


మాడుగుల మండల టాపర్ జశ్వంత్(584)ను అభినందిస్తున్న ఎంఈవోలు పాండురంగారావు, దేముడమ్మలు

మాడుగుల: మండలంలో ఈ ఏడాది పదో తరగతి పరీక్షలకు 705 మంది హాజరు కాగా 613 మంది ఉత్తీర్ణత సాధించారు. మండల వ్యాప్తంగా 87 శాతం ఉత్తీర్ణత నమోదైంది. మండలంలో ఈ ఏడాది బాలికలే అత్యధిక శాతం ఉత్తీర్ణత సాధించారు. వీరనారాయణం జెడ్పీ హైస్కూల్ విద్యార్థి యల్లపు జశ్వంత్ 584 మార్కులతో ప్రభుత్వ హైస్కూళ్లలో మండల టాపర్‌గా నిలిచాడు. గాదిరాయి గ్రామానికి చెందిన కోరుకొండ మౌనిక 583 మార్కులతో రెండో స్థానంలో నిలిచింది. మండలంలో 15 హైస్కూళ్ల నుంచి బాలికలు 323 మంది, బాలురు 290 మంది ఉత్తీర్ణత సాధించారు.

కేజీబీవీలో శత శాతం ఉత్తీర్ణత

స్థానిక కేజీబీవీలో 38 మంది విద్యార్థులకు శత శాతం ఉత్తీర్ణత సాధించారు. సిరిసాల హర్షిత 529 మార్కులతో పాఠశాల టాపర్‌గా నిలిచింది. మాడుగుల జెడ్పీ హైస్కూల్‌లో గొరిపట్టపు సిరివర్షిని 575 మార్కులతో పాఠశాల టాపర్‌గా నిలిచింది. మాడుగుల బాలికోన్నత పాఠశాలలో గొర్లి హేమ శృతి 565 మార్కులతో పాఠశాల టాపర్‌గా నిలిచింది. తాటిపర్తి గిరిజన బాలిక ఆశ్రమోన్నత పాఠశాలలో తిప్పల వాణిశ్రీ 526 మార్కులతో పాఠశాల టాపర్‌గా నిలిచింది. ఈ సందర్భంగా ఎంఆర్‌సీలో 12 ప్రభుత్వ హైస్కూళ్లలో మండల టాపర్‌గా నిలిచిన జశ్వంత్‌ను ఎంఈవోలు ఎం.పాండురంగారావు, బి.దేముడమ్మతో పాటు హెచ్‌ఎం జగన్నాథరావు, ఎంఆర్‌సీ సిబ్బంది నాగేంద్ర, రాజు, సీఆర్పీలు వొమ్మలి అచ్యుతరావు, శారదా, సురేష్, సంధ్య, బొబ్బిలి హరికృష్ణ, విద్యార్థి తల్లిదండ్రులు ఘనంగా సత్కరించారు.

సీసీ కెమెరాల ఏర్పాటుకు విరాళం

మాడుగుల రూరల్ : ఎం.కోడూరులో మరిడిమాంబ అమ్మవారి ఆలయం వద్ద సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామానికి చెందిన పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు పడాల అప్పలనాయుడు విరాళం అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులకు బుధవారం రూ.25వేల నగదును సర్పంచ్ గొల్లవిల్లి సంజీవరావు ఆధ్వర్యంలో పడాల కొండలరావు దంపతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గెంజి రాజేష్‌కుమార్, ఎంపీటీసీ ముమ్మిన రమణబాబు తదితరులు పాల్గొన్నారు.


ఆలయ కమిటీ సభ్యులకు నగదు అందిస్తున్న పడాల అప్పలనాయుడు

బడిఈడు పిల్లలను బడిలో చేర్పించండి

గొలుగొండ: బడిఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరుతూ ఏఎల్‌పురం జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు బుధవారం గ్రామంలో విస్తృత ప్రచారం చేశారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రైవేట్‌కు దీటుగా విద్యాబోధన, మంచి ఆహారం అందుతుందని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం నాగభూషణం, పీఈటీ రమణ, సర్పంచ్ లోచల సుజాత, స్థానికులు జమీల్, చిట్టిబాబు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.


ఏఎల్‌పురంలో ప్రచారం చేస్తున్న ఉపాధ్యాయులు, సర్పంచ్ సుజాత

ఉపాధి పనులకు భూమి పూజ

రావికమతం: జాబ్‌కార్డ్ కలిగి ఉన్న ప్రతి ఒక్కరికీ అడిగిన వెంటనే ఉపాధి పనులు కల్పించాలని సర్పంచ్ గెంజి మంగ మోదినాయుడు, ఎంపీటీసీ సభ్యులు వేపాడ లక్ష్మీనాగేశ్వరరావు కోరారు. మండల కేంద్రంలో పెద్దిరాజు చెరువులో ఉపాధి పనులకు బుధవారం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో గొంప ఎంపీటీసీ సభ్యులు గెంజి సూర్యనారాయణ, గెంజి వెంకటరమణ, సత్యనారాయణ, రమణబాబు, పులగాయల సత్యనారాయణ, ఈశ్వరరావు పాల్గొన్నారు.

86 మందికి దంత వైద్య పరీక్షలు

మాడుగుల రూరల్: మాడుగులలో వైభవ సీతారామాలయం వద్ద బానోదయ గ్రామీణాభివృద్ధి సంస్థ వ్యవస్థాపకుడు రాపేటి రామకొండారావు నేతృత్వంలో బుధవారం ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి వచ్చిన 86 మందికి వైద్య నిపుణులు అనిల్ నీరుకొండ, సాయి ప్రహర్ష, శ్రీనివాస వరుణ్ పరీక్షలు చేశారు. వీరిలో 60 మందిని వైజాగ్ ఆస్పత్రికి రిఫర్ చేసినట్టు వైద్యులు తెలిపారు. ఈ శిబిరంలో వైద్యులు భావన, పూర్ణిమ, గాయత్రి, సౌమ్య, పీజీ డాక్టర్లు ఈనూష్, సుమజ, వైద్య సేవలందించారు.

ఇరిగేషన్ డీఈగా సురేష్‌కుమార్

పాయకరావుపేట: నీటి పారుదల శాఖ డీఈగా ఎం.వి.సురేష్‌కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించినట్లు ఏఈ కె.శ్రీరామమూర్తి తెలిపారు. ఇంతవరకు ఇక్కడ డీఈగా పనిచేసిన ఎస్.జగదీశ్వరరావు పదవీ విరమణ చేసినట్లు చెప్పారు. సురేష్‌కుమార్ శ్రీకాకుళం నుంచి పదోన్నతిపై ఇక్కడ బాధ్యతలు స్వీకరించారన్నారు. ఈ సందర్భంగా ఆయనను కార్యాలయ సిబ్బంది అభినందించారు.